
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం 10-12-2025 పేజీలు : 10

మల్లాపూర్ డిసెంబర్ 09,ప్రజాజ్యోతి: మల్లాపూర్ మండలకేంద్రంలో సర్పంచ్ ఎన్నికలు త్రిముఖ పోటీ రోజురోజుకు వేడెక్కుతుంది.పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచే మూడు ప్రముఖ పార్టీల అభ్యర్థులు తమ తమ బలగాలను రంగంలోకి దింపి, ఇంటింటికీ తిరిగి, ఓటర్లను ఆకర్షించేలా ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. అయితే, ఎంత ప్రచారం జరిగినా,ఎంత మాటలు వినిపించినా, ఓటర్ల నాడి మాత్రం ఎవరి చేతికీ పూర్తిగా చిక్కడం లేదు.ఇదే ఇప్పుడు ఎన్నికల రంగంలో పెద్ద చర్చగా మారింది.- అభివృద్ధి ట్రాక్,యువత ఆకర్షణ, కానీ సందేహాలే ఎక్కువ:అభివృద్ధి చేసిన నాయకుడి పట్ల యువతలో స్పష్టమైన ఆకర్షణ కనిపిస్తోంది.అభ్యర్థి తండ్రి గతంలో సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తుచేస్తూ, “అదే బాటలో నడుస్తా, గ్రామం నడిచిన దారే నా దారి” అంటూ యువ అభ్యర్థి ముందుకు వస్తున్నాడు.ముఖ్యంగా మహిళా ఓట్లపై ఈ అభ్యర్థికి బలమైన ఆశాభావం ఉంది.అయినప్పటికీ, యువత ఊపు, మహిళల ఆకర్షణ ఉన్నా, తుదిగంతులో ఇవే గెలిపిస్తాయా లేదా అనేది ఇంకా స్పష్టత ఇవ్వడం లేదు. ఓటర్లలో కొన్ని సందేహాలు తారసపడుతుండడంతో ఈ అభ్యర్థి కూడా నిశ్చింతగా లేడు.- అధికార పార్టీ ఆస్తనం,ప్లెస్ పాయింట్..? మరోవైపు అధికార పార్టీ అభ్యర్థి పార్టీ శక్తిని సద్వినియోగం చేసుకుంటూ ప్రబల యత్నం చేస్తున్నారు. మా ప్రభుత్వం చేసిన అభివృద్ధి మీకందరికీ కనిపిస్తూనే ఉంది. ఇకముందు మరింత అభివృద్ధి చేస్తాం అంటూ ఓటర్ల ముందుకు వస్తున్నారు.

మిగతా 10లో...



# ఏవరిది

## త్రిముఖ పోటీలో సర్పంచ్ పీఠం

- మల్లాపూర్ సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్ల నాడి ఎవరి వైపో - ఇంకా రహస్యమే - చివరి 48గంటలే కీలకం

పోలింగ్, కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో

## నిర్వహించేలా చూడాలి

ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎస్ హెచ్ ఓ లతో వీడియో కాన్ఫరెన్స్

హాజరైన ఎస్పీ మహేష్ బి గీతే

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ - 09 (ప్రజా జ్యోతి): గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11 వ తేదీన మొదటి ఫేజ్ ఎన్నికలు పోలింగ్, కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చూడాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

6




## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో విజయ్ దివస్ వేడుకలు



6

# ఇందిరమ్మ ఇండ్ల స్థలాలలో అవకతవకలు విచారణ జరపాలంటూ బిజెపి నాయకుడు మీసా శంకర్ డిమాండ్



**ముస్తాబాద్,డిసెంబర్ 9( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో బిజెపి నాయకుడు మీసా శంకర్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. దాదాపు పది సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని స్థానిక నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు కేటాయించిందని, అయితే ఆర్థిక సమస్యల కారణంగా చాలా మంది ఇళ్లు నిర్మించుకోలేకపోయారని తెలిపారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని ఎక్కడి నుంచో వచ్చిన స్థానికేతరులు పట్టాలు లేకుండానే అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్నారని ఆరోపించారు. ఈ అక్రమ నిర్మాణాలకు గ్రామపంచాయతీ సిబ్బంది డబ్బులు తీసుకుని సహకరించడం అత్యంత అన్యాయమని మీసా శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకుని, అసలు హక్కుదారులైన నిరుపేదలకు స్థలాలు తిరిగి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ సెక్రటరీని ప్రశ్నించగా, ఇందిరమ్మ కాలనీలో అక్రమ నిర్మాణాల విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు తమ దృష్టికి రాలేదని, ఎవరైనా కంప్లైంట్ ఇస్తే చట్టపరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని చెప్పారు.

## నాగయ్యపల్లి లో సర్పంచ్ అభ్యర్థి చింతపంటి మల్లేశం ప్రచారం లో ముందంజ



**వేములవాడ డిసెంబర్ 9:** నాగయ్యపల్లి సర్పంచ్ అభ్యర్థి చింతపంంటి మల్లేశం గ్రామంలోని కులసంఘము నాయకులును గ్రామంలో పెద్దలను ఇంటి ఇంటి కి తిరిగి కలిశారు తను ఎలాంటి వాడినో మీకు అందరికి తెలుసు అని ఎల్లవేళలా మీ అందరికి అందుబాటులో ఉండేవాడినని మీకు ఏ కష్టంవచ్చిన తోడుగా ఉంటానని ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు అన్నిటిని మీకు వచ్చేలా సక్రమంగా న్యాయం అందరికి అందేంలచూస్తాను అని హామీ ఇచ్చారు మార్కెట్ చైర్మన్ రొండిరాజు మాట్లాడుచు గతంలో నేను మీ గ్రామంసర్పంచ్ గా ఎన్ని సేవలుచేశానని మీఅందరికితెలుసు అని మీఅందరిఅభిమానం తోనే ఎదిగాను అని మీ అందరి అదార ఆభిమానాలు ఎల్లపుడు నా పైన ఉండాలి అని నేను బల పరిస్తున్న అభ్యర్థి చింతపంటి మల్లేశం ను బ్యాట్ గుర్తుకు ఓట్ వేసి గెలిపించాలని చెప్పారు ఇట్టి కార్యక్రమం లో గ్రామంలో వుండే పెద్దలు పాల్గొన్నారు.

# డ్రం సీడర్‌తో వరి సాగు స్వల్పవ్యయం



**రామగిరి, డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** రైతుల ఖర్చులు తగ్గించి, వ్యవసాయంలో సమర్థత పెంచడమే లక్ష్యంగా డ్రం సీడర్ పద్ధతిని ప్రోత్సహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ అన్నారు. కల్వచర్ల గ్రామంలో రైతు రాపెల్లి రమేష్ పొలంలో ఈ నూతన పద్ధతిని ఆయన శనివారం పరిశీలించారు. డ్రం సీడర్ నాలుగు ప్లాస్టిక్ డ్రమ్స్‌ను కలిపి ప్రత్యేకంగా రూపొందించిన పరికరమని, వాటిలోని రంధ్రాల ద్వారా వరి విత్తనం నేరుగా వరుస వరుసగా పడేలా ఉంటుందని వివరించారు. విత్తనాన్ని 24 గంటలు నానబెట్టి, మరో 24 గంటలు మండే కట్టి కొద్ది మొలక వచ్చిన తర్వాత డ్రం సీడర్‌లో వేసి లాగితే, 25 సెంటీమీటర్ల దూరంలో సమానంగా పడతాయని చెప్పారు. ఈ విధానం అమలులో, పొలంలో నీరు నిల్వ లేకుండా దమ్ముగా ఉండడం, ఎగుడు దిగుడు లేకుండా సమతలంగా చేయడం తప్పనిసరి అని సూచించారు. కూలీల ఖర్చు తగ్గి, కేవలం ఒక వ్యక్తి సహాయంతో పరికరాన్ని నడపవచ్చని తెలిపారు. కేవలం 10%--%12 కిలోల విత్తనంతోనే ఒక ఎకరాకు సరిపోతుందని, నీటి వినియోగం తగ్గి, దిగుబడి కూడా సంప్రదాయ నాటు విధానంతో సమానంగా వస్తుందని శ్రీకాంత్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు హాజరై, డ్రం సీడర్ వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు.

## సీపీఆర్ చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన ఆర్మ్డ్ రిజెర్వ్డ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,గంగారాజు



**వేములవాడ డిసెంబర్, 9:** తిప్పపూర్ బస్టాండ్ వద్ద హార్ట్ ఎటాక్ తో కుప్పకూలిన వ్యక్తికి సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ లు మంగళవారం ఉదయం నాంపెల్లి గ్రామానికి చెందిన రమేష్ , వయసు 49 అనే వ్యక్తి తిప్పపూర్ బస్టాండ్ వద్ద హార్ట్ ఎటాక్ తో కుప్పకూలగా అక్కడే విధులలో ఉన్న కానిస్టేబుల్స్ శ్రీనివాస్, గంగారాజు వెంటనే స్పందించి సీపీఆర్ చేసి వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కానిస్టేబుల్స్ చాకచక్యంగా వ్యవహరించడంతో రమేష్ ప్రాణాలతో బయటపడ్డారు.

సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్స్ శ్రీనివాస్,గంగారాజు లను నెటిజన్లు అభినందిస్తున్నారు. హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి తక్షణం సాయపడేలా పోలీసులకు ఉన్నతాధికారులు ఇప్పించిన సీపీఆర్ శిక్షణ ఓ నిండు ప్రాణం నిలబెట్టింది.

# దుర్గం నగేష్ కు గౌరవ డాక్టరేట్

### సామాజిక సేవ రంగంలో విశిష్ట కృషికి అంతర్జాతీయ గుర్తింపు



**ఎన్టిపిసి, ,(ప్రజా జ్యోతి),డిసెంబర్ 9:**:సామాజిక సేవ రంగంలో చేస్తున్న విశేష సేవా కార్యక్రమాలను గుర్తించిన అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ తెలంగాణకు చెందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకుడు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ ఏ నాగేశ్వరరావుకు "డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్" విభాగంలో గౌరవ డాక్టరేట్‌ప్రదానంచేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. యూనివర్సిటీ సెనేట్, అడ్వైజరీ బోర్డ్ సమగ్ర పరిశీలన అనంతరం ఈ గౌరవం ప్రకటించామని, యూనివర్సిటీ మెమోరాండంలో పేర్కొంది. **డిసెంబర్ 13న చెన్నైలో కాన్వొకేషన్:**గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వార్షిక కాన్వొకేషన్ కార్యక్రమం డిసెంబర్ 13, 2025న చెన్నైలో జరగనుండగా, ఆ వేదికపైనే ఈ గౌరవ డాక్టరేట్‌ను దుర్గం నగేష్ ఏ నాగేశ్వరరావుకు ప్రదానం చేయనున్నట్లు వ్యవస్థాపకుడు, ఛైర్మన్ డా. పి. మాన్యువెల్ వెల్లడించారు. **సామాజిక సేవ -- గౌరవానికి మూలం:**విద్య, ఆరోగ్యం, పేదల సంక్షేమం, హక్కుల సాధన, సామాజిక న్యాయ విభాగాల్లో దుర్గం నగేష్ ఏ నాగేశ్వరరావు గత కొన్నేళ్లుగా చేస్తున్న సేవా కార్యక్రమాలు అంతర్జాతీయ వేదికల దృష్టిని ఆకర్షించాయి. సమాజపు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా నిరంతర సేవ చేస్తూ, పలు సంస్థలతో కలసి చేపట్టిన కార్యక్రమాలకు ఈ డాక్టరేట్ గుర్తింపుగా నిలిచింది. యూనివర్సిటీ బోర్డ్ ఈ పురస్కారాన్ని "అసాధారణ సామాజిక సేవా దృష్టిలో పెట్టుకుని ఇవ్వబడుతున్న అత్యున్నత సత్కారం"గా పేర్కొంది"దుర్గం నగేష్ ఏ నాగేశ్వరరావు సమాజానికి చేసిన కృషి విశిష్టమైనది. ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకురావాలనే అతని సమాజ సేవాస్ఫూర్తి ఆదర్శప్రాయంగా నిలుస్తోంది. ఈ గౌరవం పూర్తిగా అర్హత పొందిన వ్యక్తికే దక్కింది" అని మెమోరాండంలో పేర్కొంది. **నగేష్ ఏ నాగేశ్వరరావు స్పందన:**తనపై చూపిన గౌరవం పట్ల స్పందించిన దుర్గం నగేష్ ఏ నాగేశ్వరరావు మాట్లాడుతూ"ఇది నాకు మాత్రమే కాదు సామాజిక మార్పు కోసం శ్రమిస్తున్న ప్రతి సేవాకారునికి లభించిన గుర్తింపు. ఈ గౌరవం నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తోంది" అని పేర్కొన్నారు.

## తుది దశ తెలంగాణ ఉద్యమ రోజు డిసెంబర్ 9



**వేములవాడ డిసెంబర్ 9: ప్రజాజ్యోతి:** సబ్బండ వర్గాల పోరాటం, అమరుల త్యాగం, కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో ఢిల్లీ పీఠం వణికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారం బిస్తున్నట్లు ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి నేటికి 16యేండ్లు అయినా సందర్భంగా నవంబర్ 29 దీక్షా దివస్లేకపోతే డిసెంబర్ 9 లేదు,జూన్ 2లేదు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు గారి ఆదేశాల మేరకు పార్టీ నిర?యించిన క్రమంలో వేములవాడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్యరంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం మరియు అంబేద్కర్ పూలమాలలు వేసి యాచకులకు పండ్లు పంపిణీ చేశారు.

## చొప్పదండి పట్టణం లో దీక్షా దివస్

**చొప్పదండి, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):** డిసెంబర్ 9 తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తొలి ప్రకటన వచ్చిన సందరాన్నీ స్మరిస్తూ చొప్పదండిపట్టణం లోని అంబేద్కర్ చౌరస్తాలో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి తదనంతరం తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల సాధన కై ఛలో ఢిల్లీ



కరీంనగర్ టౌన్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి ): బీసీ హక్కుల సాధన కోసం చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈనెల 10,11,12 తేదీల్లో జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా, కార్యక్రమం లో బీసీల 42 శాతం రిజర్వేషన్ల, హక్కులు కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ప్రధానమైన డిమాండ్ తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ క ృష?య్య గారి నేత ృత్వంలో బీసీలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈరోజు ఉమ్మడి జిల్లా నుంచి బీసీ సంఘం నాయకులు ఢిల్లీకి తరలి వెళ్లారు. సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో, విద్యా,ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీల బతుకులు మారుతాయి అన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని అలాగే తెలంగాణలో 42 శాతం బీసీ బిల్లును ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో చర్చకు తీసుకురావాలని అందుకు కాంగ్రెస్ ఎంపీలు బిల్లుపై ఒత్తిడి తీసుకువచ్చి బీసీ బిల్లును 9%వ్త% షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కొన్ని సంవత్సరాలు గా పోరాడుతున్న బీసీలకు వారి న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర నాయకులు శ్రీమన్నారాయణ,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మనోజ్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూప,రాజేందర్, బీసీ సంఘము నాయకులు ఉన్నారు.

## చలి తీవ్రతతో గుండె పోటు ప్రమాదం

**- మెడికవర్ వైద్యులు**

కరీంనగర్ టౌన్, డిసెంబర్ 9( ప్రజాజ్యోతి):చలి తీవ్రతతో నరాలు



కుంచించుకుపోయి గుండెపై ఒత్తిడి పెరగడం కారణంగా గుండె పోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని మెడికవర్ వైద్యులు తెలిపారు. మంగళవారం మెడికవర్ ఆసుపత్రిలో సీజన్‌లో వచ్చే గుండె జబ్బులు, మధుమేహ వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూమిగతా సీజన్ల కంటే చలికాలంలో నీళ్లు తక్కువగా తాగడం వల్ల రక్తం చిక్కబడడం, ఆస్తమా, స్మోకింగ్‌తో ఊపిరితిత్తుల దారులు మూసుకుపోయి గుండెపై ఒత్తిడి పెరుగుతుందన్నారు. అదే విధంగా రక్తం చిక్కబడడం, రక్తసరఫరాలో ఇబ్బందుల వల్ల గుండెకు ఆక్సిజన్ అందక గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదముందన్నారు. గుండె వ్యాధిగ్రస్తులు ప్రమాదకర చలిలో బయటకు వెళ్లకూడదని సూచించారు. ఈ సీజన్‌లో షుగర్ పేషెంట్లు పొల్యూషన్ తీవ్రత కారణంగా ఊపిరితిత్తుల వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా షుగర్, కిడ్నీ, బీపీ, కేన్సర్, టీబీ వ్యాధితో బాధపడే వారు పొల్యూషన్‌కు దూరంగా ఉంటూ తగినంత నీరు తాగుతూ, వ్యాయామం చేస్తూ వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో కార్డియాలజిస్టులు డాక్టర్ వాసుదేవరెడ్డి, డాక్టర్ అనీష్ పబ్బ, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, క్రిటికల్‌కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కరా?కర్, ఆపరేషన్ మేనేజర్ సాయిచరణ్, హెచ్‌ఆర్ మేనేజర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపెల్లి సర్పంచ్ అభ్యర్థి ఇల్లందుల లాస్య ప్రణీత్ కుమార్



వేములవాడ డిసెంబర్,9: ప్రజాజ్యోతి: ?వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇల్లందుల లాస్య ప్రణీత్ కుమార్. తమ మద్దతుదారులతో కలిసి గ్రామంలో విస్త ృతంగా పర్యటిస్తూ ప్రచారం నిర్వహించారు. ?సర్పంచ్ అభ్యర్థిగా 'ఉంగరం' గుర్తుపై పోటీ చేస్తున్న ఇల్లందుల లాస్య ప్రణీత్ కుమార్ , తమకు ఒక అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామ ప్రజలు నన్ను గెలిపిస్తే, మర్రిపెల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివ ృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా క ృషి చేస్తాను. మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్ల నిర్మాణం వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తాను," అని హామీ ఇచ్చారు. ?గ్రామ అభివ ృద్ధి తన ముఖ్య లక్ష్యమని పేర్కొన్న ఇల్లందుల లాస్య ప్రణీత్ కుమార్ , తమ ఎన్నికల గుర్తు అయిన 'ఉంగరం' గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఈ ప్రచారంలో మాజీ సర్పంచ్ కటకం మల్లేశం. స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రచారానికి తెం ప్రలోభాలకు ఎరా

**- నిత్యం దావతులు - తొలి విడత పోలింగ్‌కు కేవలం రెండు రోజులే**

**- ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో అభ్యర్థులు - ఎలాగైనా సరే గెలిచి తీరాలన్న ఆలోచనలో పోటీదారులు**

**- పట్నం నుండి పల్లెలకు కదులుతున్న ఓటర్లు - రసవత్తరంగా మారిన పంచాయతీ పోరు**

పంచాయతీఎన్నికలురసవత్తర స్థాయికి చేరుకున్నాయి.తొలివిడత పోలింగ్‌కు ఈనెల 11వ తేది కావడంతో కేవలం రెండు రోజుల గడువే ఉంది. ప్రచారం ముగియడంతో ఓటర్లను అభ్యర్థులు ప్రలోభాలు పెట్టేందుకు ఏరా వేస్తున్నారు.దీంతో ప్రచారం తోపాటు ప్రలోభాలు ఊపందుకున్నాయి.మందు.. విందుతో ఓటర్లను ఖుషీ చేస్తున్నారు.ముఖ్యంగా రామడుగు మండలంలో 23 గ్రామపంచాయతీలు ఉండగా గ్రామపంచాయతీ పోరులో 94 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ప్రధాన పార్టీలు పావులు కదుపుతున్నాయి.చాలా చోట్ల అధికార కాంగ్రెస్.. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారుల మధ్య పోటీ కనిపిస్తుండగా అక్కడక్కడ బీజేపీ మద్దతుదారుల స్వతంత్ర అభ్యర్థులు పోటీలో కనిపిస్తున్నారు.ఎలాగైనా సరే.. ఎంత ఖర్చయినా సరే అనే రీతిలో ముందుకు సాగుతున్నారు.డబ్బులు లేకున్నా మిత్రులు,బంధువుల వద్ద తీసుకోవడమో లేదా అప్పు చేసేందుకు సైతం వెనుకాడటం లేదు.ఆరున్నరేళ్ల తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో ఎలాగైనా విజయం సాధించాలనే పట్టుదలతో ఉన్నారు.ఈ ఎన్నికలు పార్టీ రహితంగా జరుగుతున్నా ప్రతి అభ్యర్థి ఏదో ఒక పార్టీకి అనుబంధంగానే బరిలోకి దిగుతున్నారు. ముఖ్యంగా మండలంలోని పెద్ద గ్రామ పంచాయతీలు అయిన రామడుగు,వెలిచాల, గోపాల్రావుపేట గ్రామాలలో ఓటింగ్ కీలకంగా మారనుంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీదారుల ప్రవర్తన,సేవాభావం,అందుబాటులో ఉన్నారా..? లేదా..?ఓటర్లు ఆదరిస్తారు.అయినా ప్రలోభాలు కొనసాగుతున్నాయి.గతంలో పని చేశారా లేదా? ఆరా తీస్తున్నారు.అంతే కాకుండా కొన్ని గ్రామాలలో బహిరంగంగానే మద్యం,మందు పంపిణీ చేస్తూ డబ్బులతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని సమాచారం.దీంతోగ్రామాల్లో పోలీసుల నిఘా కనిపించడంలేదని ప్రజలు అంటున్నారు. **- చివరి రెండు రోజులే కీలకం** :పంచాయతీ ఎన్నికలు చివరి దశకు చేరుకున్నాయి. మూడు దశలకు సంబంధించిన నామినేషన్ల పర్వంముగిసింది.నేటితో చివరి విడత నామినేషన్ల ఉపసంహరణ ముగియనుంది.పోటీ తీవ్రంగా ఉన్న గ్రామాల్లో వారం పది రోజుల నుంచే మందు,విందుతో ముంచెత్తుతున్నారు.కులాలు, యువజన,మహిళా సంఘాల వారీగా మాట్లాడుకుని డబ్బులు పంచుతున్నారు.మొదటి విడత పోలింగ్‌కు రెండు రోజుల ముందు డబ్బు,మద్యం పంచేందుకు అభ్యర్థులు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. అంతేకాకుండా పట్నంలో స్థిరపడిన కుటుంబాలు ఎన్నికలను పురస్కరించుకొని పల్లెలకు పెద్ద ఎత్తున కదులుతున్నారు. **- నిత్యం దావతుల్..**అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.నిత్యం మందు, విందుతో దావత్‌లు చేస్తున్నారు.కొంత మంది ఏకంగా కిచెన్లు ఏర్పాటు చేసి విందులిస్తున్నారు.పగలు,రాత్రి అనే తేడా లేకుండా మధ్యాహ్నం నుంచే ఈ విందు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.దావత్‌లకు ఫాంహౌస్‌లు,వ్యవసాయ క్షేత్రాలు,పంట పొలాలు,రహస్య ప్రదేశాలను ఎంచుకుంటున్నారు.మద్దతు దారులు చేజారి పోకుండా జాగ్రత్త పడుతున్నారు.కొందరైతే ఓటుకు ఇంతని లెక్కలేసి పోలింగ్‌కు ఒకటి రెండు రోజులముందు డబ్బు పంపిణీకి ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తోతోంది.కొన్ని గ్రామాల్లో ఇళ్లకు నేరుగా మద్యాన్ని చేరవేస్తున్నట్లు సమాచారం. **- కొరవడిన నిఘా....**ప్రస్తుత ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చులను నిఘా విభాగం పెద్దగా పట్టించుకున్నట్లు కనిపిండం లేదు.ఇదే అదనుగా భావించిన అభ్యర్థులు ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఎన్నికల వ్యయా న్ని తగ్గించడానికి ప్రభుత్వం పరిశీలకులను నియమించినా పోటీదారులు ఖాతరు చేయడంలేదు. బహిరంగంగానే మద్యం,మందు పంపిణీ చేస్తూ డబ్బులతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని తెలుస్తుంది.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

ముస్తాబాద్: డిసెంబర్ 9( ప్రజా జ్యోతి ): మదికుంట గ్రామానికి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఘటనలో పోలీసులు భారీగా మద్యం సీజ్ చేశారు. ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గణేష్ తెలిపిన వివరాల ప్రకారం, మోహినికుంటకు చెందిన పల్లాటి కుమార్ 167 క్వార్టర్ బాటిల్స్ (సుమారు 30.6 లీటర్లు) మద్యం కారులో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా అతనిపై కేసు నమోదుచేసి, ఉపయోగించిన ఒక కారు మరియు మొత్తం 30.6



లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం అమ్మకాలు, రవాణా చేయడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

**కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో ఎళీళీషివాణి విధ్యార్థుల ప్రతిభ**

**20 గోల్డ్, 3 సిల్వర్ మెడల్స్ కైవసం**

**కోనరావుపేట: డిసెంబర్.09(ప్రజాజ్యోతి):** రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీల్లో ఎళీళీషివాణి విధ్యానికేతన్ విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల కస్పాండెంట్ ఎరవెల్లి స్వామిదాను తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఆదివారం వేములవాడ పట్టణంలో ఫస్ట్ లెవెల్ కుంగ్ ఫూ, కరాటే ఛాంపియన్షిప్ ను వీర కుంగ్ ఫూ నిర్వహించిన టోర్నమెంటులో సన్రైజ్ తైక్వాండో ఆధ్వర్యంలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. రాష్ట్రం నుండి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన విధ్యార్థులతో కుమిటి విభాగంలో తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి 20 బంగారు, 3 సిల్వరు పతకాలు సాధించారని అన్నారు.



పతకాలు సాధించిన విద్యార్థులను తైక్వాండో కోచ్ మంగళగిరి శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# జిల్లాలో ఆసుపత్రి ప్రసవాల పెంపుపై దృడమైన దృష్టి

**ఆశా నోడల్ సూపర్వైజర్ల సమీక్షలో డీఎంహెచ్ఓ డా. వి. వాణిశ్రీ సూచనలు**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 9:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన ఆశా నోడల్ సూపర్వైజర్ల నెలవారీ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. వి. వాణిశ్రీ కీలక సూచనలు చేశారు. ఆసుపత్రి ప్రసవాలను తప్పనిసరిగా పెంచే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.ఫుల్ టర్మ్ గర్భిణీలను నిరంతరంగా ట్రాక్ చేస్తూ, ప్రతి ఒక్కరికీ స్పష్టమైన ప్రసవ ప్రణాళిక సిద్ధం చేసి, జీజీహెచ్ రామగుండం, డిహెచ్ పెద్దపల్లి, సుల్తానాబాద్%--%మంథని సిహెచ్సీలలోనే ప్రసవాలు జరిగేలా ఆశాలు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక శిక్షణ పొందిన స్టాఫ్ నర్సులు, గైనకాలజిస్టులు, పిల్లల నిపుణులు అందుబాటులో ఉన్నారని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు"ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు తగ్గిపోతే సహించేది లేదు" అని ఆమె స్పష్టం చేశారు.**ఆరోగ్య జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలు:**క్షయవ్యాధి లక్షణాలు ఉన్నవారిని వెంటనే తెమడ పరీక్ష, ఎక్స్-రే చేయించాలన్నారు.ఆంటీ మైక్రోబియల్ నిరోధకత నివారణకై పరిశుభ్రత పాటించడం, అవసరం లేని యాంటీబయోటిక్స్ వినియోగాన్ని నిలిపివేయడం అత్యవసరమని ఆమె సూచించారు.మందులు డాక్టర్లు సూచించినట్లే పూర్తిగా వాడాలని ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు.త్వరలో ప్రారంభమయ్యే లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ కోసం ఆశాలు, వైద్య బృందాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో లెప్రసీ లక్షణాలపై విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు.**ఎన్సీడీ స్క్రీనింగ్ తప్పనిసరి:**30 ఏళ్లు పైబడిన వారందరికీ ఎన్సీడీ స్క్రీనింగ్ చేయించి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. హైపర్టెన్షన్, మధుమేహం నిర్ధారణ అయిన వారికి వెంటనే మందులు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. ఆర్. రాజమౌళి, డా. బి. శ్రీరాములు, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, వైద్యాధికారి డా. లక్ష్మీ భవాని, సిహెచ్ఓ దయామని, ఆశా నోడల్ సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్ గా గెలిపిస్తే విలాసాగర్ రూపు రేఖలు మారుస్తా

**గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా -సర్పంచ్ అభ్యర్థి బుర్ర గోపాల్**

**బోయినపల్లి డిసెంబర్.09(ప్రజా జ్యోతి) :** విలాసాగర్ గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే విలాసాగర్ గ్రామ రూపు రేఖలను మార్చి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి బుర్ర గోపాల్ పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో ఇంటింటా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు ప్రజల మనిషిగా ముందుకు వచ్చానని ఆశీర్వదించి లేడీస్ పర్స్ గుర్తుకు ఓటేసి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణాలను చేపట్టి అభివృద్ధిలో భాగమయతనని గుర్తు చేశారు.పదవిలో లేకున్న గ్రామంలో సహాయ సహకారాలు అందించానని గ్రామ




అభివృద్ధికి ఎల్లప్పుడు ముందుంటానని ప్రజా సేవ చేసేందుకు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని రాష్ట్రస్థాయిలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానాని హామీ ఇచ్చారు.ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి..అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని గ్రామస్తులను వేడుకున్నారు. డిసెంబర్ 14 న జరిగే ఎన్నికల్లో లేడీస్ పర్సు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు..

# మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం

**-ఐదు వార్డులు కూడా ఏకగ్రీవం**



**వీణవంక డిసెంబర్ 9,( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ గా కలకొండ సరోజన మధుకర్ రెడ్డి ఏకగ్రీవమయ్యారు. హుజురాబాద్ డివిజన్ లోనే ఏకైక ఏకగ్రీవ గ్రామ పంచాయతీ గా మల్లన్నపల్లి నిలిచింది. సర్పంచ్ తో పాటు ఐదు వార్డులు ఏకగ్రీవం కావడం తో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కొత్తగా గ్రామ పంచాయతి ఏర్పడగా రెండో సర్పంచ్ గా సరోజన ఏక గ్రీవం కావడం విశేషం. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ..ప్రజల సహకారం తో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల సహకారం తో గ్రామ అభివృద్ధి కి తొడ్పాతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎలుక రాజును అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**తిమ్మాపూర్ డిసెంబర్ 9 ( ప్రజాజ్యోతి ):** గ్రామ అభివృద్ధితోపాటు ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ముందుకు వచ్చిన ఎలుక రాజును సర్పంచుగా గెలిపించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.మంగళవారం తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఎలుక రాజుతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు.ఈ సందరరేగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎప్పుడూ పాత వారికే కాకుండా ప్రజా సేవ చేసేందుకు ముందుకు వచ్చే యువకులకు అవకాశం ఇవ్వాలన్నారు. రాజును గెలిపిస్తే రేణికుంట సమగ్ర అభివృద్ధికి తోడ్పడతానని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో రూ.6 లక్షలతో ఓపెన్ బావి నిర్మించామని, రూ.5.60 లక్షలతో స్కూల్ కాంపౌండ్ వాల్, రూ. 4 లక్షలతో వంట గది, రూ.3 లక్షలతో హైస్కూల్ ప్రత్యేక మరమ్మతులు చేయించామని, రూ. 50వేలతో హైస్కూల్ కు క్రీడా సామాగ్రి అందజేశామన్నారు. అంతే కాకుండా దాదాపు 30 లక్షలతో గ్రామంలో పలు చోట్ల సీసీ రోడ్లు నిర్మించామని, లక్షా 50వేలతో మంచినీటి పైప్ లైన్ వేశామన్నారు. అలాగే 19 మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా కార్డుల్లో అదనపు పేర్లు చేర్పించిడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇంటి పథకం కింద 43 ఇండ్లు మంజూరు చేయగా, 36 ఇండ్లు వివిధ దశల్లో ప్రగతిలో ఉన్నట్టు ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచు, వార్డు సభ్యుల అభ్యర్థులను గెలిపించడం ద్వారా గ్రామాభివృద్ధికి దోహదపడాలని ఎమ్మెల్యే గ్రామస్తులను కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ఎలుక రాజు, పార్టీ నాయకులు శ్రీగిరి రంగారావు,గోపు మల్లారెడ్డి,తమ్మనవేణి రాములు యాదవ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బోయిని సంపత్ కుమార్, బోనాల కరుణాకర్, వార్డు అభ్యర్థులు,నాయకులు తమ్మనవేణి స్వప్న,కుంబం లక్ష్మి, బి.రాజమణి, బామండ్ల సంపత్, బి. కవిత, జె.సునీల్ రెడ్డి, ఎలుక మహేశ్, బి.తిరుపతి, కుంబం అశోక్, ల్యాగల మల్లారెడ్డి,పోతుగంటి భారతి, పూదరి విజయ, బోయిని రేణుక, నరహరి గోపాల్ రెడ్డి, ఎలుక శ్రీధర్, కోడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ఘన సన్మానం



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 9( ప్రజాజ్యోతి):** టీఎన్జీవోల జిల్లా కార్యదర్శి నీటిపారుదారుల శాఖ సూపరిండెంట్ సంగేం లక్ష్మణరావు నీటిపారుదల శాఖ రాష్ట్ర అడ హక్ కమిటీ కన్వీనర్‌గా నియమితులై పదవిని స్వీకరించిన సందరరేగా, టీఎన్జీవో జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘన సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా నుండి రాష్ట్ర స్థాయి కీలక బాధ్యతలు చేపట్టే నాయకులు ఎదగడం టీఎన్జీవో సంఘానికి గర్వకారణంగా అభిప్రాయపడ్డారు. వ్యవస్థాపక అధ్యక్షులు మారం జగదీశ్వర్ గతంలో ఇరిగేషన్ శాఖ రాష్ట్ర అధ్యక్షులుగా చూపిన నాయకత్వం స్థానంలో, కరీంనగర్ జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు కి ఈ అవకాశం దక్కడం కరీంనగర్ జిల్లాకు ప్రత్యేక గౌరవమని పేర్కొన్నారు. లక్ష్మణరావు క్రమశిక్షణ, సంఘనిబద్ధత, నిరహంకార వైఖరి, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చూపిన నిజాయితీ, క ృషి వంటి లక్షణాలు ఆయనను ఈ పదవికి అర్హుడిగా నిలబెట్టాయని తెలిపారు. రాష్ట్ర కన్వీనర్‌గా ఆయన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్ గూడ ప్రభాకర్ రెడ్డి గెజిటేడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ కార్యదర్శి ఎడ్ల అరవింద్ రెడ్డి టీఎన్జీవోల సంఘం కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి అసోసియేట్ అధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ మహిళా నాయకులు ఇరుమల్ల శారద సునీత నాయకులు రమేష్ గౌడ్ ప్రసాద్ రెడ్డి పోలు కిషన్ నాగరాజు కోమ్మెర శ్రీనివాస్ రెడ్డి కామ సతీష్ పటేల్ లవ కుమార్ వెలిచాలా శ్రీనివాసరావు కరుణాకర్ అజ్గార్ అలీ శంకర్ జగన్ గౌడ్ కమలాకర్ శంషుద్దీన్ నారాయణ పూర?చందర్ రాజయ్య విక్రమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లను అరెస్టు చేయాలి

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృషా?రెడ్డి**

**చొప్పదండి, డిసెంబర్ 9 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి, మానకొండూరులోని కొందరు రైస్ మిల్లర్లు క్వింటాల్కు 5 కేజీల తరుగు దాన్యం ఇస్తూ 41 కి బదులు 43 కేజీల బ్యాగు తూకం వేస్తున్నప్పటికీ లారీకి పది క్వింటాళ్లు అదనంగా డిమాండ్ చేస్తూ ధాన్యం దిగుమతి చేసుకోవడం లేదని జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి సదరు రైస్ మిల్లులను బ్లాక్లిస్టు చేయడంతో పాటు మిల్లర్ల గోదాములలోని బ్యాగులను తనిఖీ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క ృషా?రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు చొప్పదండి తాహసిల్దార్ కార్యాలయంలో స్థానిక బీజేపీ నాయకులతో కలసి రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సివిల్ సప్లైస్ అధికారులు రైస్ మిల్లర్ల తో కుమ్మక్కవడం వల్లనే రైస్ మిల్లర్లు రైతులను , కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఖాతారు చేయడం లేదని జిల్లాలో అదనపు తూకం వేస్తూ తరుగు పేరుతో దోపిడీ చేస్తున్న ఏ ఒక్క రైస్ మిల్లర్ పై సివిల్ సప్లై అధికారులు చర్య తీసుకున్న దాఖలా లేకపోవడమే ఎందుకు నిదర్శనమని క ృషా?రెడ్డి ఆరోపించారు. గత పది రోజులుగా చెప్పదండి మండలం నుంచి కొన్ని రైస్ మిల్లులకు వెళ్తున్న ధాన్యంపై రైస్ మిల్లర్లు తరచూ పేజీలు పెడుతున్న అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఇటీవల రైతులు ధర్నా చేసినప్పటికి అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారో ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రైస్ మిల్లర్ల దోపిడీ అరికట్టకపోతే రైతుల ప్రత్యక్ష ఆందోళనలు ఎదుర్కోవాల్సి ఉంటుందని సింగిరెడ్డి క ృషా?రెడ్డి హెచ్చరించారు.

# సర్పంచ్ గా గెలిపిస్తే మల్కపేట రూపు రేఖలు మారుస్తా

**- గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా-సర్పంచ్ అభ్యర్థి ఎదురుగట్ల అంజయ్య గౌడ్**



**కోనరావుపేట:డిసెంబర్.09(ప్రజా జ్యోతి):** మలకపేట గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే మల్కపేట గ్రామ రూపు రేఖలను మార్చి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి ఎదురుగట్ల అంజయ్య గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో ఇంటింటా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు ప్రజల మనిషిగా ముందుకు వచ్చానని ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటేసి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణాలను చేపట్టి అభివ ృద్ధిలో భాగమయతనని గుర్తు చేశారు. పదవిలో లేకున్న గ్రామంలో సహాయ సహకారాలు అందించానని గ్రామ అభివ ృద్ధికి ఎల్లప్పుడు ముందుంటానని ప్రజా సేవ చేసేందుకు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని రాష్ట్రస్థాయిలో అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి.. అభివ ృద్ధి అంటే ఏంటో చూపిస్తానని గ్రామస్తులను వేడుకున్నారు. డిసెంబర్ 11న జరిగే ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# తాజా మాజీ సర్పంచ్ కుటుంబసభ్యుడికి టీజీపీయే ఘన సన్మానం

**రాష్ట్ర నాయకుడు దార మధు చేతుల మీదుగా శాలువా, మెమెంటో అందజేత**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 9:** మంథని మండలంలోని గుమ్మునూరు గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ బందెల లావణ్య భర్త కీర్తిశేషులు రామస్వామికు లక్ష్మీపురంలోని వారి నివాసంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందరరేగా టీజీపీయే (తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్) రాష్ట్ర నాయకులు, అలాగే తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల%--%కళాశాల బాలుర మంథని పేరెంట్స్ కమిటీ చైర్మన్ దార మధు సావిత్రిబాయి ఫూలే చిత్రపటంతో ఉన్న టీజీపీయే మెమెంటోను అందజేసి, శాలువాతో సత్కరించారు. కుటుంబ పెద్దలు తెలిపిన సేవలు, గ్రామాభివ ృద్ధిలో రామస్వామి అందించిన సహకారాన్ని స్మరించుకుంటూ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆయన కుటుంబాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బందెల రవీందర్, సంపత్, రాజేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్రాశాలపల్లిలో స్వయంభూ దుర్గామాత వివాదం ముదురుతోంది

**విగ్రహం తొలగింపుపై ఎన్ టి పి సి ప్రయత్నాలపై గ్రామంలో తీవ్ర ఆగ్రహం**

**గ్రామం భవిష్యత్తు ప్రమాదంలో పడేలా వ్యక్తిగత రాజకీయం వద్దంటున్న ప్రజలు**



**ఎన్టిపిసి,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 9:** నర్రాశాలపల్లిలో స్వయంభూ దుర్గామాత విగ్రహం వెలుగులోకి వచ్చిన ఘటన%ొా% గత నెల రోజులుగా గ్రామాన్ని కుదిపేస్తోంది. సోలార్ ప్లాంట్ తవ్వకాలలో బయల్పడిన ఆ విగ్రహాన్ని అక్కడి నుండి తొలగించాలనే ఎన్టిపిసి ప్రయత్నాలు ప్రజల్లో తీవ్ర అనుమానాలకు తావిస్తున్నాయి. "గుడి కడితే భూమి ఇవ్వాల్సి వస్తుంది కాబట్టే తొలగింపుకు తెగబడుతున్నారా?" అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. విగ్రహం గ్రామానికి రాగా రాజకీయ క్రీడగా మార్చే ప్రయత్నాలపై మండిపడుతున్న ప్రజలువిగ్రహాన్ని కొందరు వ్యక్తులు ఆతురతతో, మరికొందరిని పావులుగా ఉపయోగించి గ్రామానికి తీసుకురావడం ప్రజల్లో మిశ్రమ స్పందనకు దారితీసింది. "అమ్మవారు ఊరికి రావడం ఆనందదాయకమే ౹ కానీ దానిని వ్యక్తిగత ప్రదర్శనగా మార్చడం ప్రమాదకరం" అని పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కరి అతి ఉత్సాహంతో ఊరి పేరే కాదు, గ్రామ భూముల భవిష్యత్తూ ప్రమాదంలో పడవచ్చని గ్రామజనం హెచ్చరిస్తున్నారు. గ్రామాభివ ృద్ధి పేరు చెప్పుకుని మూలల్లో కుట్రలుకొంతమంది వ్యక్తులు మూలకు కూర్చొని నిర?యాలు తీసుకోవడం, గ్రామం మొత్తానికి తెలియకుండా మతపరమైన సమస్యను రాజకీయరంగంలోకి దించేందుకు ప్రయత్నిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "ఊరి సమస్యను ఇంటి సమస్యలా చూసి ఏకపక్షంగా నిర?యాలు తీసుకోవడం నియంతత్వం తప్ప ఏమీకాదు" అని పెద్దలు మండిపడుతున్నారు. ఎన్టిపిసితో ప్రత్యక్షంగా మాట్లాడి గుడికి స్థలం ఖరారు చేయాలంటున్న గ్రామస్తులుగుడి నిర్మాణానికి స్థలం కేటాయించడంపై ఎన్ టి పి సితో అధికారికంగా చర్చించేందుకు గ్రామం తరఫున ఏకగ్రీవంగా కమిటీఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "ఎవరికి ఏమి హక్కు ఉంది? ఎవరి ఆదేశంపై నిర?యాలు తీసుకుంటున్నారు?" అనే ప్రశ్నలు గ్రామంలో వినిపిస్తున్నాయి. వ్యక్తిగత హీరోయిజం వద్దు -- గ్రామ ఏకాభిప్రాయం ముఖ్యంఇది వ్యక్తిగత విషయం కాదు, ఇది ఒకరి రాజకీయ బలం చూపించే వేదిక కాదు, ఇది గ్రామ భవిష్యత్తుతో నేరుగా సంబంధం ఉన్న నిర?యం అని"అమ్మవారిని ఎవరు తీసుకొచ్చారో వారి సేవను ఎవరూ చెరిపేయలేరు%ొా% కానీ గ్రామ నిర?యం మాత్రం అందరిదీ అవ్వాలి" అని గ్రామం గట్టిగా చెబుతోంది. గ్రామస్తులు ఒకే మాట"కులాలూ కాదు, మతాలూ కాదు, రాజకీయాలూ కాదు ౹ మన గ్రామం ముఖ్యం, మన అమ్మవారి గుడి ముఖ్యం. కలిసి కూర్చొని, కలిసి నిర?యిద్దాం." అని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు

# రుక్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో "స్నేహిత" పై అవగాహన




**చొప్పదండి, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ జడ్పీహెచ్ఎస్ లో మంగళవారం"స్నేహిత" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల బాలికల భద్రత, ఆరోగ్యం, వ్యక్తిగత, పరిసరాల శుభ్రత, ఆన్లైన్ మోసాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ శ్రీవాణి, డిసిపిఓ పర్వీనా, ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ ను సన్మానించిన ఎమ్మెల్యే



**చొప్పదండి, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన వడ్లకొండ తిరుమల-కొమురయ్యను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం అభినందించారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రజల రుణం తీర్చుకునేలా గ్రామాన్ని అభివ ృద్ధి చేయాలని సూచించారు. గ్రామ అభివ ృద్ధికి తన సహాయ,సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్, కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చూడాలి

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎస్ హెచ్ ఓ లతో వీడియో కాన్ఫరెన్స్**

**హాజరైన ఎస్పీ మహేష్ బి గీతే**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ - 09 (ప్రజా జ్యోతి ):** గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11 వ తేదీన మొదటి ఫేజ్ ఎన్నికలు పోలింగ్, కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చూడాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు.గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎస్ హెచ్ ఓ లతో జిల్లా సమీక ృత కార్యాలయాల సముదాయం నుంచి మంగళవారం ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ఎన్నికల వ్యయ, సాధారణ పరిశీలకులు రాజ్ కుమార్, రవి కుమార్, నోడల్ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ నెల 11 న మొదటి విడత ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో మద్యం అమ్మకాలు నిషేధం ఉంటుందని వివరించారు. గ్రామంలో ఓటు లేని వ్యక్తి ఆ గ్రామంలో ఉండకుండా చూడాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల పీఓకు తప్ప ఎవరికీ మొబైల్ ఫోన్ల అనుమతి లేదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల లోపల ప్రచారం కోసం కౌంటర్లు ఏర్పాటు చేయడానికి అనుమతి లేదని తెలిపారు. మూడు విడతల్లో ఎన్నికలు పూర్తయ్యేవరకు ఎన్నికల కోడ్ ఉంటుందని, అందరూ గమనించాలని స్పష్టం చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామాగ్రి పంపిణీపై సూచనలు చేశారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన వాహనంలోనే సామగ్రితో పోలింగ్ కేంద్రానికి వెళ్లాలని స్పష్టం చేశారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మండలాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది అందరూ విధులకు హాజరయ్యేలా ఆయా ఎంపీడీఓ లు పర్యవేక్షించాలని, ప్రతీ ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వర్తించాలని, నివేదికలు ఎప్పటికప్పుడు అందించాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ శాతం ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని, పారదర్శకంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు.**ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ** :ఎన్నికల నిర్వహణకు సంబంధించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. శాంతిభద్రతలు విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే అధికారులు వెంటనే తెలియజేయాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, నోడల్ అధికారులు శేషాద్రి, లక్ష్మీరాజం, డీపీఓ షరీఫుద్దిన్, నవీన్, భారతి తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో ఉంటా అభివ ృద్ధి చేస్తా

**-ఓగులాపూర్ లో ఊపందుకున్న గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి ప్రచారం**

**- ప్రచారంలో దూసుకుపోతున్న లేడి పర్సు గుర్తు**



**చిగురుమామిడి డిసెంబర్09 (ప్రజా జ్యోతి):** ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ గ్రామ అభివ ృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని లేడి పర్సు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరుతూ ఓగులాపూర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని చెప్పారు.గ్రామ ప్రజల సహకారంతో గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను మంత్రి ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని చెప్పారు.గ్రామంలో ఏ వార్డుకు వెళ్లిన రమా దేవికి ఆ వార్డు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.ఓగులాపూర్ గ్రామ అభివ ృద్ధి రమాదేవి శ్రీనివాస్ రెడ్డితోనే సాధ్యం అంటూ వారితో కలిసి నడుస్తున్నారు.ఎంతో వెనుకబడిన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేయాలనే లక్ష్యంతో సర్పంచ్ గా పోటీ చేస్తున్న రమాదేవిని తప్పకుండా గెలిపిస్తామని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎంద్రా అనిల్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాకు ఓటు వేస్తే అన్ని విధాల అభివృద్ధి చేస్తా

**యువ న్యాయ వాధి మార.తేజ**



**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామ సర్పంచ్ గా పోటీ చేసిన యుగ న్యాయవాది మారతేజ తమ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మంగళవారం మంగళవారం రోజున ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు ప్రచారం ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించి అనంతరం ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు ఈయన ప్రచారానికి భారీ స్పందన లభించింది నాకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లనుకోరారు.

# శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం

**మూడు మండలాలలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్**

**హుజురాబాద్ ఏసీపీ వాసంశెట్టి మాధవి**



**జమ్మికుంట, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి) :** జమ్మికుంట మండలంలోని కోరపల్లి ఇల్లందకుంట మండల కేంద్రాలలో,వీణవంక మండల పరిధిలోనిచల్లూర్, రెడ్డిపల్లి, గ్రామాలతో పాటు హుజురాబాద్ ఏసీపీ వాసంశెట్టి మాధవి ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించబడింది. ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో నమ్మకం పెంపొందించడంతో పాటు, శాంతి%--%భద్రతలను కాపాడడానికి, చట్టవ్యతిరేకచర్యలనుఅరికట్టడానికి ఫ్లాగ్ మార్చ్ ఉపయోగపడుతుందని ఏసీ పి మాధవి అన్నారు. గ్రామాల్లో పోలీసుల రూట్ డామినేషన్, బల ప్రదర్శన ద్వారా ప్రజల్లో భద్రతా భావనను కలిగించడం, అసాంఘిక కార్యక్రమాలకు హెచ్చరిక పంపడం కార్యక్రమం ప్రధానఉద్దేశం అని అన్నారు. ఎన్నికల సమయంలో ఏవైనా అనుచిత చర్యలు, బెదిరింపులు, చట్ట ఉల్లంఘనలు గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలనిప్రజలకుసూచించారు.ఈకార్యక్రమంలోజమ్మికుంటసి ఐలురామకృష్ణ?గౌడ్,లక్ష్మీనారాయణ,ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, శంకరపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి, లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసీబీ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఇంచార్జి కలెక్టర్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ - 9 (ప్రజా జ్యోతి ):** అవినీతి నిరోధక శాఖ వారోత్సవాల సందర్భంగా రూపొందించిన పోస్టర్లను సమీక ృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఏసీబీ సీఐ పున్నంచందర్, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, పర్యవేక్షకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటే భవితకు బాట" ఆడియో సీడీ విడుదల

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 9( ప్రజాజ్యోతి):**



తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కంసాని ఉదయ ప్రకృతి ప్రకాష్ నిర్మించిన ఓటే భవితకు బాట ఆడియో సిడిని కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిఅడిషనల్ కలెక్టర్అశ్వినితానాజీవాకడేతోకలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైనఓటునువినియోగించుకోవాలనిఅన్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధానమైనదని, ప్రజల చేతిలో ఆయుధమైని అన్నారు. ఈ పాటలను రచించిన తెలంగాణ సాంస్కృతి సారథి పాటల రచయిత ప్రకృతి ప్రకాష్ ఆలపించిన కంసాని ఉదయ, ప్రకృతి ప్రకాష్ ను అభినందించారు.

## సర్పంచులను మోసం చేసినబిఆర్ఎస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ ప్రభుత్వంలో సర్పంచ్ లకు పెద్దపీట**

**కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వండి**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి):**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ప్రజలు ఎన్నుకోవాలని, గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కారు కట్టుబడి ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.. కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లోని 10 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. గత బిఆరెస్ సర్కార్ సర్పంచులను అవమానించిందని, నిధులు ఇవ్వకుండా విధులు నిర్వర్తించకుండా మోసం చేసిందని సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ లకు పెద్దపీట వేస్తుందని, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు సుడా తరపున గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని తెలిపారు.. బిఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులను నమ్మొద్దని, రెండేళ్ల ప్రజాపాలన చూసి కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రజలు నిలబడాలని ఆయన కోరారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి తో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టుకున్న జిల్లా టాస్కోర్స్, పోలీసులు

**1,33,000/- రూపాయల విలువ గల మద్యం, ఒక కార్ సీజ్.**

**బోయినపల్లి డిసెంబర్ 9: (ప్రజాజ్యోతి ):** స్థంభంపల్లి గ్రామానికి చెందిన సంతోష్ మరియు సుమన్ అనే ఇద్దరు వ్యక్తులు సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ పట్టణ పరిధిలోని నంధికామాన్ వద్ద గల వైన్స్ నుండి మద్యం కొనుగోలు చేసి స్థంభంపల్లి గ్రామానికి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు జిల్లా టాస్కోర్స్ బృందం మరియు బోయినపల్లి పోలీసులు దాడులు నిర్వహించాగా వారి వద్ద 1,33,000/- రూపాయల 253 లీటర్ల మద్యం లభించిందిఎన్నికల నియవళి ఉల్లగించిన నేపథ్యంలో అట్టి మద్యం,వారు తరలిస్తున్న కార్ సీజ్ చేసి వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసు నమోదు చేయడంజరిగిందనిబోయినపల్లి ఎస్.ఐ రమాకాంత్ తెలిపారు.సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం, డబ్బు రవాణాకు పాల్పడితే నియమావళి ప్రకారం చర్యలు తప్పవి ఈసందరరేగా ఎస్.ఐ హెచ్చరించారు.




## మొదటి ఫేజ్ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తవద్దు

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**ఎన్నికల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష**

**హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, ఎన్నికల పరిశీలకులు**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ - 09 (ప్రజా జ్యోతి):**

మొదటి ఫేజ్ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు.మొదటి ఫేజ్ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, అబ్జర్వర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం వీడియో కానారేన్స్ సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ఎన్నికల వ్యయ, సాధారణ పరిశీలకులు రాజ్ కుమార్, రవి కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందరరేగా ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, జిల్లాల వారిగా మొదటి ఫేజ్ లో భాగంగా సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలు, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల వివరాలను ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామగ్రి పంపిణీ కొరకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల సామగ్రి పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, రెండు వందల మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండకుండా చూడాలన్నారు. ఉప సర్పంచ్ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిచేయాలన్నారు. వీడియో కానారేన్స్ లో భాగంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో ఐదు మండలాల్లో 76 గ్రామ పంచాయతీ స్థానాలు, 521 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులు, పిఓ, ఓపిఓ, ఇతర అధికారులను అవసరానికి అదనంగా నియమించుకోవడంతో పాటు, వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామని వివరించారు. సరిపడినంత పోలింగ్ సామగ్రి అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఎన్నికల సామగ్రి పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, పకడ్బందిగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు రవి కుమార్ మాట్లాడుతూ, మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. ఇప్పటికే దాదాపు ఓటరు స్లిప్ ల పంపిణీని పూర్తి చేశామని అన్నారు. జిల్లా మహేష్ బి గీతే మాట్లాడుతూ, మొదటి దశ గ్రామ పంచాయితీ ఎన్నికలకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వీడియో కానారేన్స్ లో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, నోడల్ అధికారులు శేషాద్రి, లక్ష్మీరాజం, డీపీఓ షరీఫుద్దిన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- నవాబుపేట గ్రామంలో గడపగడపకు గుళ్ల రజిత రాజు ప్రచారం**

**- బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి**



**చిగురుమామిడి డిసెంబర్09 (ప్రజా జ్యోతి):**

గ్రామ అభివృద్దె లక్ష్యంగా,నిరంతరం ప్రజల్లో ఉండే తమను ఆదరించి సర్పంచ్ గా గెలిపిస్తే నవాబుపేట గ్రామాన్ని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటమే లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుళ్ల రజిత రాజులు తెలిపారు.మంగళవారం నవాబుపేట గ్రామంలో గడపగడపకు సర్పంచ్ అభ్యర్థి రజిత రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పెద్ద ఎత్తున నిర్వహించారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తన వంతుగా నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.వార్డు సభ్యులందరినీ గెలిపించి తనకు మద్దతుగా నిలవాలని ఓటర్లను రజిత రాజు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,బోయిని వేణు,మహమ్మద్ షాబుద్దీన్,బోయిని వంశీకృష?,గూళ్ళ కనకయ్య,గూళ్ల మధు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో విజయ్ దివస్ వేడుకలు



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 9( ప్రజాజ్యోతి):**

నగర బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో విజయ్ దివస్ వేడుకలను మంగళవారం తెలంగాణ చౌక్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష? రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు లు హాజరై తెలంగాణ తల్లిచిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గులాబీ రంగుకల గాలి బెల్లున్ ల ను గాలి లోకి వదిలారు. అనంతరం కోర్టు చౌరస్తా లో గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నగర బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షౌకత్ బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నగర బిఆర్ఎస్వి అధ్యక్షులుబొంకురి మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్అధ్యక్షులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ ర్యాలీసర్పంచ్ అభ్యర్థి పరికిపండ్ల రామ్‌కు ప్రజల ఘన స్వాగతం

**చక్రవాకం ఫేమ్ సెల్వరాజ్ కుమార్, జబర్దస్త్ యాక్టర్స్ రాము-- వినోద్ పాల్గొనడంతో ఉత్సాహం రెట్టింపు**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 9:** బసంత్‌నగర్ గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం మంగళవారం మరింత జోరందుకుంది. ప్రముఖ నటుడు చక్రవాకం ఫేమ్ సెల్వరాజ్ కుమార్, జబర్దస్త్ యాక్టర్లు రాము, వినోద్ ప్రత్యేక అతిథులుగా పాల్గొనడంతో గ్రామంలో సందడి నెలకొంది. ఆలయ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వద్ద ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగి గుట్ట క్వార్టర్స్ వద్ద ముగిసింది. గ్రామంలో ఎప్పుడూ లేనంతగా మహిళలు, యువత, వ ృద్ధులు, కార్మికులు స్వఛ్ఛందంగా తరలి రావడం ప్రచారానికి హై??ట్‌గా నిలిచింది. ర్యాలీకి నాయకత్వం వహించిన సెల్వరాజ్ కుమార్ మాట్లాడుతూ,"బసంత్‌నగర్ అభివ ృద్ధికి స్పష్టమైన దిశా--ద ృష్టి ఉన్న నాయకుడు పరికిపండ్ల రామ్. సేవాభావం ఉన్న నాయకుల చేతుల్లోనే గ్రామం మార్పు సాధ్యమవుతుంది" అని ప్రజలను ఉద్దేశించి అన్నారు. వేలాది మంది పాల్గొన్న ఈ ర్యాలీ సందర్భంగా ప్రజలు పరికిపండ్ల రామ్‌పై తమ పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. "అభివ ృద్ధి -- సేవ -- పారదర్శకత" ఆధారంగా రూపొందించిన మేనిఫెస్టోకు గ్రామస్తులు ఘన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి పరికిపండ్ల రామ్ మాట్లాడుతూ,"ప్రజల ప్రేమ నాకు బాధ్యతను మరింత పెంచింది. ఆరోగ్యం, విద్య, ఉపాధి, వ్యవసాయం, పర్యావరణం, పారదర్శక పాలనలో బసంత్‌నగర్‌ను తెలంగాణలోనే 'స్మార్ట్%--%మోడల్%-- %ఆదర్శ గ్రామం'గా తీర్చిదిద్దడం మా సంకల్పం" అని తెలిపారు. బసంత్‌నగర్‌లో జరిగిన భారీ ర్యాలీ గ్రామ ఎన్నికల వేడిని మరింత పెంచి, రామ్ అభ్యర్థిత్వానికి అదనపు బలం చేకూర్చింది.

# సప్తగిరి ఇండస్ట్రీ మిల్లు అవకతవకలపై విచారణ చేపట్టాలి

**రైతుల ధాన్యం సేకరణలో నిలువు దోపిడీ చేస్తున్నమిల్లు వ్యాపారి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**



**జమ్మికుంట,డిసెంబర్09 ( ప్రజాజ్యోతి ):** రైతుల నుంచి ధాన్యం సేకరణ విషయంలో జమ్మికుంట పట్టణంలోని సప్తగిరి ఇండస్ట్రీ మిల్లు చేస్తున్న నిలువు దోపిడీ, అవకతవకలపై ఉన్నతస్థాయిలో విచారణ జరపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం జమ్మికుంట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పంజాల శ్రీనివాస్ మాట్లాడారు. ప్రభుత్వం కోనుగోళ్లలో భాగంగా రైతుల ద్వారా ఐకెపి కేంద్రాల నుంచి సేకరించిన వడ్లను అలాట్ మెంట్ చేసిన జమ్మికుంట సప్తగిరి ఇండస్ట్రీస్ మిల్లులో దోపిడీకి పాల్పడుతూ సదరు మిల్లు వ్యాపారి లబ్దిపొందుతున్నాడని ఆరోపించారు. వారికి కేటాయించిన ఐకెపి ద్వారా రైతుల నుంచి సేకరించిన ధాన్యంలో తేమ, తాలు, తప్ప వంటి లోటు పాట్లను ఆసరాగా చేసుకుంటూ రైతులను తీవ్రంగా దోపిడీ చేశారని పేర్కొన్నారు. సదరు సప్తగిరి ఇండస్ట్రీస్ మిల్లులో ఐకెపి కేటాయించిన ధాన్యానికి, మిల్లు ద్వారా చూపించిన ట్రక్ షీట్ లో భారీగా వ్యత్యాసం చూపిస్తూ రైతులను నిలువు దోపిడీ చేశారని తెలిపారు. ఒక్కో రైతుల నుంచి 10,20 30 ఇలా క్వింటాళ్ల కొద్ది వ్యత్యాసం చూపించి సదరు మిల్లు వ్యాపారి భారీ దోపిడీకి పాల్పడ్డారని పేర్కొన్నారు. అటు ఐకెపి కేంద్రాల నిర్వాహకులను, ఇటు అధికారుల కనుసన్నల్లోనే దోపిడీ జరిగిందని బలమైన అనుమానం కలుగుతోందన్నారు. ప్రక%--%తి వైపరీత్యాలు, పెట్టుబడుల భారంతో చెమటోడ్చి పండించిన పంటను అమ్ముకుందామన్నా రైతులకు కష్టాలు తప్పడం లేదన్నారు. ఐకెపి కేంద్రాల్లో వడ్లు ఆరబోసి తేమ శాతం వచ్చిన తర్వాత జరిగిన కొనుగోళ్ల అనంతరం మిల్లులకు చేరవేసేదాక రైతులకు తిప్పలు తప్పడం లేదన్నారు. రోజుల తరబడి ఆరబోసి వానదేవుడిని ప్రార్థించుకున్న పంట విక్రయించుకున్న తర్వాత రైతుకు కనీస మద్దతు ధర దక్కడం గగనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైస్ మిల్లుల వ్యాపారులు ప్రభుత్వాన్ని, అధికారులను శాసించే విధంగా వ్యవహరించినా చర్యలు లేకపోవడం దురద%--%ష్టకరమన్నారు. సదరు సప్తగిరి మిల్లు గతంలో వడ్లను మరాడించి ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని సకాలంలో ఇవ్వకున్నా చర్యలు కానరాలేదు. కోట్లాది రూపాయలలో బ్యాంకు గ్యారంటీలు చెల్లిస్తూ రైతులను నిలువు దోపిడీ దందా కొనసాగిస్తున్నారని అన్నారు. అందుకు కొంత మంది అధికారులు సైతం మద్దతిస్తున్నారని ఆరోపించారు. సదరు సప్తగిరి ఇండస్ట్రీస్ రైస్ మిల్లు వ్యాపారి ధాన్యం కేటాయింపుల విషయంలో అధికారులకు సరైన పూచీకత్తులు ఇవ్వకున్నా దందా యధేచ్ఛగా సాగించాడని, వందలాది మంది రైతుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో జరిగిన ఈ దోపిడీని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జమ్మికుంట మండల కార్యదర్శి గజ్జి ఐలయ్య, వీణవంక మండల కార్యదర్శి రాంగోపాల్, సమ్మయ్య పాల్గొన్నారు.

# ఒకే రోజు 6 లక్షల విలువ గల రెండు రోజుల ఎల్వోసి మంజూరు చేపించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**వేములవాడ డిసెంబర్ 9 : ప్రజాజ్యోతి:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చిర్లవంచ గ్రామానికి చెందిన బొంగిని అభిలాష్ కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వంనుండి 3 లక్షల 50 వేల,వేములవాడ పట్టణానికి చెందిన వేద శ్రీ కు 2 లక్షల 50 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకుడబ్బులు మంజూరు చేపించారు ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# అవినీతి రహిత సమాజమే మనందరి లక్ష్యం

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్9 (ప్రజాజ్యోతి):** అవినీతి రహిత సమాజం మనందరి లక్ష్యమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం పురస్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కానారేన్స్ హాల్లో ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణ, ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. అవినీతి వ్యతిరేక దినోత్సవ పోస్టర్లు ఆవిష్కరించారు. అవినీతిని నిరోధిస్తామని అధికారులు, ఉద్యోగులు కలెక్టర్ తో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవినీతి నిర్మూలనలో విద్యార్థి, యువత పాత్ర చాలా కీలకమని అన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తమ కర్తవ్యాన్ని బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఏసీబీ డి.ఎస్.పి విజయ్ కుమార్, ఇన్స్ స్పెక్టర్ క ృష? కుమార్, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

# భోగంపాడు సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం

**ఏడు వార్డులు సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక**

**సర్పంచ్ గా ఏలేటి నిర్మల - రఘుపతి రెడ్డి**

**జమ్మికుంట, డిసెంబరు09 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలంలో భోగంపాడు సర్పంచ్ గా ఏలేటి నిర్మల - రఘుపతి రెడ్డి ఏకగ్రీవం అయినట్లు ఎంపీడీఓ రాజేశ్వరరావు తెలిపారు. గ్రామంలో జనరల్ మహిళా రిజర్వేషన్ ఉండగా సర్పంచ్ బరిలో ముగ్గురు నామినేషన్ వేయగా నిర్మలను ఏకగ్రీవం చేశారు. అయితే గ్రామ అభివ ృద్ధి విషయంలో రూ. 21 లక్షలకు ఏకగ్రీవం అయినట్లు స్థానికంగా చర్చ నడుస్తుంది.. సర్పంచ్ తో పాటు 7 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి..రాపాల భాస్కర్, ఎక్కటీ సరోజన, కొత్త లక్ష్మి, కాసం ఇంద్ర రెడ్డి,నర్ర సుగుణ,జిల్లెల కమలాకర్,జిల్లెల రాజిరెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. ఈ సందర్భంగా సర్పంచ్ ఏలేటి నిర్మల రఘుపతి రెడ్డి మాట్లాడుతూ... భవిష్యత్తులో గ్రామ అభివ ృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అందరికీ అందుబాటులో ఉంటూ గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తానని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అర్హులందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన గ్రామ ప్రజలకు క ృతజ్ఞతలు తెలిపారు.



# చిన్న రాతుపల్లి గ్రామ సర్పంచిగా ఓద్దు లక్ష్మన్ను గెలిపించండి

**బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్**

కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్న రాతిపల్లి గ్రామ సర్పంచ్ గా బిజెపి మద్దతు తో నిలుచున్న సర్పంచ్ అభ్యర్థి ఒద్దిలక్ష్మణ్ కత్తెర గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు ఆయన బుధవారం రోజున ఇంటింటా ప్రచా రంనిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పేర్ల శంకర్ మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీధర్ బిజెపి నాయకులు పిల్లలమర్రి రాముడు పంజాల సతీష్ దాసరి ఆకాష్ ఉయ్యాల నరేష్ పోగుల శ్రీనివాస్ దాసరి క ృష? సమ్మద్రాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## ఎస్సీ ఎస్టీ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా కార్యదర్శిగా అందే చంద్రయ్య నియామకం



**చిగురుమామిడి డిసెంబర్ 09(ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన అందే చంద్రయ్యను కరీంనగర్ జిల్లా ఎస్సీ,ఎస్టీ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు.తనపై నమ్మకంతో తనను నియమించిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గడిపె రాములకు,కార్యవర్గ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.సంఘానికి కట్టుబడి ఉంటు నిబంధనలను పాటిస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తాననిహామీ ఇచ్చారు.అందే చంద్రయ్య నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను .గెలిపిస్తే గ్రా మా లు. అభివృద్ధి చెందుతాయి

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):** కాలువ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం కిష్టంపేట్ తారుపల్లి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు సర్పంచులను గెలిపించినట్లయితే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు .సూచించారు. అభ్యర్థులను గెలిపించి పల్లెలను



బాగు చేసుకోవాలని ఆయన గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. లతోపాటు వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు .నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 9( ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ సీనియర్ నాయకులు "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలోసోనియాగాంధీ జన్మదినం సందర్భంగా నగరంలోని తెలంగాణ చౌక్ వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ రక్త దాన శిబిరానికి ముఖ్య అతిథులుగాకరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రదాతగా తెలంగాణ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన మహానేత సోనియాగాంధీని వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తున్నదని కార్యకర్తల్లో విశ్వాసం నింపుతూ పార్టీకి పునర్ వైభవం తెచ్చేలా ఆమె కృషి చేస్తున్నారని కొనియాడారు.పునర్ వైభవం తెచ్చే దిశగా కార్యకర్తల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపుతూ ఆదర్శంగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి , కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ కోఆపరేటివ్ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్ , రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి , కార్యదర్శి ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి , మాజీ ప్రభుత్వ విప్ ఆరేపల్లి మోహన్ , జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కిం ఫహద్, యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, ప్రశాంత్, రాహుల్, అనిల్, అజీమ్, వివిధ విభాగాల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ముస్త్యాల ప్రజల కోసం ప్రాణం ఉన్నంతవరకు పోరాడుతా

**బి ఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సుంకరి మహేందర్ (మహేష్)**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), డిసెంబర్ 9:** నమ్ముకున్న గ్రామ ప్రజల ఆశీర్వాదం ఉంచి వారు గెలిపిస్తే ప్రజాసేవ చేస్తా అని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ సుంకరి మహేందర్ అన్నారు. రామగిరి మండలం ముస్త్యాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సుంకరి మహేందర్ (మహేష్) నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరు ఎన్ని పన్నాగాలు పన్నినా తన విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని గ్రామ ప్రజల ఆశీర్వాదం తనపై ఉందని ధీమా వ్యక్తం కి చేస్తూ ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేను గెలిచిన తర్వాత చేయాల్సిన ముందు పనులు గ్రామ దేవత అయిన ఊరు పోచమ్మ కొలిపించడం నది ఒడ్డుకు పుష్కర ఘాటు నిర్మించడం, స్మశాన వాటికకు వెళ్లే దారి సిసి రోడ్ వేపించడం గ్రామపంచాయతీ నుండి కొత్త రోడ్డు వరకు సిసి రోడ్ వేదించడం ప్రజలకు గోపి గాడు తో పాటు వారి గుడి నిర్మించడం గ్రామంలో వీధి దీపాలు సెంటర్లైట్ ఏర్పాటు



చేయడం నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం ఇంకా మరెన్నో అభివృద్ధి పనులు చేయడం కోసమే మీ ముందుకు వస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైన్స్ షాప్ ఎత్తివేయాలని రాస్తారోకో

**అధికారులు స్పందించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం**

**పోలీసుల హామీతో ధర్నా విరమణ**



**జమ్మికుంట, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి ) :** జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్డులో జనావాసాలు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ పలు పార్టీలకు చెందిన నాయకులు మహిళలు రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ విద్యాసంస్థలు, ప్రభుత్వ వైద్యశాల, దేవాలయాలతో పాటు కుటుంబాలు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో వైన్ షాప్ ఏర్పాటు చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికే ఈ విషయం గురించి జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నతాధికారులకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి వైన్ షాపును ఎత్తివేయాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని జనవాసాల మధ్య బ్రాండ్ షాపు ఏర్పాటు చేయడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఒకవైపు ప్రభుత్వ పాఠశాల మరోవైపు ప్రభుత్వ ఆసుపత్రి మరోవైపు ఆలయాలు ఉన్నాయని ఇలాంటి స్థలంలో బ్రాండ్ షాపుకు అనుమతి ఇవ్వడం సరైన పద్ధతి కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఆదాయం మీద ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని విద్యార్థులు స్కూలుకు వెళ్లే సమయంలో రోడ్లపై మందుబాబులు మూత్ర విసర్జన చేస్తున్నారని ఎలాంటి సదుపాయాలు లేకుండా అనుమతులు ఇవ్వడం విచిత్రంగా ఉందని వారు అన్నారు. ప్రశాంతంగా ఉన్న ఈ ఏరియాలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడంతో ఇక్కడ పరిస్థితులు గందరగోళంగా మారాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వైన్ షాప్ లో తరలించాలని వారు డిమాండ్ చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న మహిళలకు యువకులకు వివిధ సంఘాల నాయకులకు ఉన్నత అధికారులతో మాట్లాడి మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక – శివకుమార్ గౌడ్, ప్రజా శివసేన సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు బోళ్ల స్వామి, ఏబీవీపీ నాయకులు సాయి రాం, మహిళా నాయకులు విజయ, శ్రావణి, మౌనిక, స్వర?, రాధిక, స్రవంతి, లాస్య, శ్రావణి మహిళలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసే ఉపాధ్యాయులకు స్పెషల్ క్యాజువల్ లీవ్ ఇవ్వాలి

**-పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ**

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 09,ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లాలో మూడు విడుత లలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోస్టల్ ఓటు వేసే,ప్రత్యక్ష ఓటు వేసే ఉపాధ్యాయులకు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయాలని అదేవిధంగా ఎన్నికల విధులలో పాల్గొన్న ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నికల అనంతరం డిసెంబర్ 12 ,15,18 తేదీలను ఆన్ డ్యూటీలుగా పరిగణించాలని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ గౌడ్ కి వినతి పత్రం అందజేశారు.



# ఘనంగా మహాభారత నవాహిణిక ప్రవచనం

**జగిత్యాల టౌన్, డిసెంబర్09,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణం స్థానిక ధరూర్ శివారు కరీంనగర్ రోడ్డు లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో గత 4 రోజులుగా అత్యంత వైభవవోపేతంగా నిర్వహిస్తున్న మహాభారత నవాహ్నిక ప్రవచన జ్ఞాన యజ్ఞం ఘనంగా సాగుతుంది ఈ మహా యగ్జ%శీ% సందర్భంగా రెడ్డి కళ్యాణమండపం భక్తులతో కిక్కిరిసిపోయి జనసంద్రంలా మారిపోయింది. ఈ మహాభారత ప్రవచనాలను శృంగేరి శారదాపీఠం ఆస్థాన పండితులు, ప్రవచన నిధి,సనాతన ధర్మ సవ్యసాచి, డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి కన్నులకు కట్టినట్టుగా వివరిస్తున్నారు ఈ మహాభారత ప్రవచన జ్ఞాన యజ్ఞం లో శాస్త్రి వారు వివరిస్తూ మహాభారతం అంటే మనమే అని అందులోని పాత్రలన్నీ మన జీవితాలను ప్రభావితం చేస్తాయని మంచిని ఆచరించి చెడును విడిచిపెట్టాలని




అన్నారు. భారతం చెప్పుతుంటే హృదయాలకు హత్తుకునే ఉదాహరణలతో ప్రవచన యజ్ఞం సాగిస్తున్నారు.

# త్రిముఖ పోటీలో సర్పంచ్ పీఠం ఎవరిది

**- మల్లాపూర్ సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్ల నాడి ఎవరి వైపో- ఇంకా రహస్యమే**

**- చివరి 48గంటలే కీలకం**



**మల్లాపూర్ డిసెంబర్ 09,ప్రజాజ్యోతి:** మల్లాపూర్ మండలకేంద్రంలో సర్పంచ్ ఎన్నికలు త్రిముఖ పోటీ రోజురోజుకు వేడెక్కుతుంది. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచే మూడు ప్రముఖ పార్టీల అభ్యర్థులు తమ తమ బలగాలను రంగంలోకి దింపి, ఇంటింటికీ తిరిగి, ఓటర్లను ఆకర్షించేలా ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. అయితే, ఎంత ప్రచారం జరిగినా,ఎంత మాటలు వినిపించినా, ఓటర్ల నాడి మాత్రం ఎవరి చేతికీ పూర్తిగా చిక్కడం లేదు. ఇదే ఇప్పుడు ఎన్నికల రంగంలో పెద్ద చర్చగా మారింది.

**అభివృద్ధి ట్రాక్,యువత ఆకర్షణ, కానీ సందేహాలే ఎక్కువ:**

అభివృద్ధి చేసిన నాయకుడి పట్ల యువతలో స్పష్టమైన ఆకర్షణ కనిపిస్తోంది. అభ్యర్థి తండ్రి గతంలో సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తుచేస్తూ, "అదే బాటలో నడుస్తా, గ్రామం నడిచిన దారే నా దారి" అంటూ యువ అభ్యర్థి ముందుకు వస్తున్నాడు. ముఖ్యంగా మహిళా ఓట్లపై ఈ అభ్యర్థికి బలమైన ఆశాభావం ఉంది. అయినప్పటికీ, యువత ఊపు, మహిళల ఆకర్షణ ఉన్నా, తుదిగంతులో ఇవే గెలిపిస్తాయా లేదా అనేది ఇంకా స్పష్టత ఇవ్వడం లేదు. ఓటర్లలో కొన్ని సందేహాలు తారసపడుతుండడంతో ఈ అభ్యర్థి కూడా నిశ్చింతగా లేదు.

**అధికార పార్టీ ఆస్తనం,ప్లెస్ పాయింట్..?**

మరోవైపు అధికార పార్టీ అభ్యర్థి పార్టీ శక్తిని సద్వినియోగం చేసుకుంటూ ప్రబల యత్నం చేస్తున్నారు. మా ప్రభుత్వం చేసిన అభివృద్ధి మీకందరికీ కనిపిస్తూనే ఉంది. ఇకముందు మరింత అభివృద్ధి చేస్తాం అంటూ ఓటర్ల ముందుకు వస్తున్నారు. అధికారంలో ఉన్నాననే నమ్మకం, ఆత్మవిశ్వాసం కనిపిస్తున్నా, ఏమైందో కానీ ఓటర్ల నుంచి పూర్తి ధ్రువీకరణ మాత్రం ఆయనకూ రావడం లేదు. చేసిన అభివృద్ధి చూసి, చేయబోయే అభివృద్ధికి బాట వేయండి" అని చెబుతున్న ఈ అభ్యర్థి మాట ఓటర్ల హృదయాలనెంతవరకు తాకుతుందో చెప్పలేని పరిస్థితి.

**బహుజన పిలుపు,బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ యువతలో చర్చ:**

మూడో అభ్యర్థి బహుజన వాదాన్ని ప్రధాన ఏజెండాగా ఎంచుకొని ముందుకు సాగుతున్నారు. మల్లాపూర్ సర్పంచ్ స్థానాన్ని వరుసగా రెడ్డి వర్గం ప్రాతినిధ్యం వహించిన సందర్భంలో,ఈసారి మాత్రం బహుజన శక్తులను ఏకం చేస్తామని స్పష్టంగా చెబుతున్నారు. ఈ అభ్యర్థి ప్రచారం యువత,బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లో చురుగ్గా సాగుతుం డడంతో కొంత ఊపు కనిపిస్తోంది. అయితే పెద్ద సందేహం ఒక్కటే,బహుజన ఉద్యమం తీసుకువచ్చే ఉత్సాహం ఐదేళ్ల పాలనలో నిలుస్తుందా? ఈ ప్రశ్న ఓటర్లను ఆలోచనలో పడేస్తోంది.

**- ముగ్గురి పావులు సమబలం:**

ముగ్గురి ప్రచారం కూడా సమర్థంగానే ఉంది. ఎవరూ వెనకడుగు వేయడం లేదు. ప్రతి ఓటు కోసం పావులు కదులుతున్నాయి. అయినా ఓటర్లు మాత్రం సూటిగా చెప్పేస్తున్నారు. అభివృద్ధి మాటే మాకు ముఖ్యమైనది అని అంటున్నారు. ఎవరూ తమతమ వర్గాల కథలను చెప్పుకుంటున్నప్పటికీ, ఓటర్లు మాత్రం చివరి వరకూ నిలకడ చూపడం లేదు. ఎవరికి ఎంత ఊపు,ఎవరికి ఎంత అవకాశమంటే,గత ఎన్నికల్లోలాగా స్పష్టమైన సంకేతం ఈసారి కనిపించడం లేదనే చెప్పవచ్చు.

**అయితే.. గెలుపు ఎవరిది?**

ఈ త్రిముఖ పోటీలో ముగ్గురూ తమకున్న శక్తినంతా వినియోగిస్తున్నప్పటికీ, గెలుపుకు స్పష్టమైన రహదారి ఇప్పటికీ ఎవరికీ కనబడడం లేదు. ఓటర్ల నాడి చివరి 48 గంటల్లో మారే అవకాశం ఉండటంతో,అంతిమ విజేత ఎవరో అంచనా వేయడం మరింత క్లిష్టంగా మారింది. ఒక్క మాటలో చెప్పాలంటే మల్లాపూర్ సర్పంచ్ త్రిముఖ పోటీలో గెలిచేది అభివృద్ధి వాగ్దానాన్ని నమ్మించిన నాయకుడే అని స్పష్టమవుతుంది. ఐతే సర్పంచ్ ఎవరయ్యే అవకాశం ఉందనేది ప్రశ్నర్థకంగా మారింది. ఎవరు ఓట్లను చివరి నిమిషం వరకు కట్టిపడేస్తారనేది అభ్యర్థుల్లో అయోమయానికి గురించేస్తుందనే చెప్పవచ్చు. ఓటు వేసే రోజు వరకు అంచనాలు మారుతూనే ఉంటాయు,ఈసారి ఓటర్లు చెప్పేదే నిజమా,చివరి పలుకే ఫలితం గా మారనుందా అనేది వేచి చూడాల్సిందే.!

## ఉపాధ్యాయుడినైన నేనుసర్పంచ్ గా పోటీ చేశా ఆదరించి ఓట్లు వేయండి

**సర్పంచ్ అభ్యర్థి సబ్బనిప్రసాద్**


**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):** కార్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో సర్పంచ్ బరిలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న సబ్బని ప్రసాద్ ప్రచారంలో దూసుకుపోతున్నాడు ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నాడు నన్ను గెలిపిస్తే అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఓటర్లకు హామీ ఇస్తున్నాడు ఓట్లు వేసి ఆదరించాలని కోరుతున్నాడు.



## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**.-సిఐ నీలం రవి**

**కొడిమ్యాల,డిసెంబర్ 09,(ప్రజాజ్యోతి):** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్టు మల్యాల సిఐ నీలం రవి తెలిపారు. కొడిమ్యాల మండల కేంద్రంలో మంగళవారం ఎస్సై సందీప్ సమక్షంలో పోలీస్ సాయుధ బలగాలతోటి మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ప్రధాన వీధుల గుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజల్లో ధైర్యం నింపడానికే పోలీస్ ఫ్లాగ్ మార్చ్ అని, ప్రజల భద్రతే ముఖ్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్టు, ప్రజలకు నిత్యం అందుబాటులో పోలీసులు ఉంటారని భరోసా కల్పించడానికి,స్వేచ్ఛ న్యాయ సమ్మతమైన ఎన్నికల కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో రాపిడి యాక్షన్ ఫోర్స్, పోలీసులు పాల్గొన్నారు.




## ఓటర్లను పలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు

**- ఎస్ఐ నవీన్ కుమార్**

**కథలాపూర్ డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసిన, బెదిరింపులకు గురిచేసిన కఠిన చర్యలు తప్పవని కథలాపూర్ ఎస్ఐ నవీన్ కుమార్ హెచ్చరించారు. మంగళవారంతో పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 11న జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అభ్యర్థులు ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మండలంలోని 18 గ్రామాల్లో 83మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, 188 వార్డులకు గాను 387 మంది పోటీ చేస్తున్నట్లు చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు ఓటర్లకు డబ్బులు పంచిన, అభ్యర్థుల గుర్తులకు సంబంధించిన వస్తువులను పంపిణీ చేసిన, తప్పుడు ఆరోపణలు ప్రకటనలు చేసినచట్టరీత్యా నేరమవుతుందన్నారు. మద్యం సీసాలను డంపు చేసిన, డబ్బులు పంచుతూ, గుంపులు గుంపులుగా కంటబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరు బాధ్యతగా పోలీసులకు సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

